క్లుప్తంగా

సౌత్‌మోపూరు కళాశాల ప్రిన్సిపల్‌గా విజయలక్ష్మి



నెల్లూరు సిటీ: రూరల్ మండలం సౌత్‌మోపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా ఎం విజయలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ప్రిన్సిపల్‌కు అధ్యాపకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధ్యాపకుల సహకారంతో విద్యార్థుల సంఖ్యతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తామన్నారు.

రేపు లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు

నెల్లూరు(బృందావనం): లక్ష్మీదేవి జయంతిని పురస్కరించుకుని సుజాతమ్మకాలనీలోని అష్టలక్ష్మి మందిరంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు శ్రీగణపతి సచ్చిదానంద కృష్ణ జ్ఞానబోధ సభ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ అజయ్‌కుమార్ శనివారం తెలిపారు. ఉదయం 7 గంటలకు పంచామృతాభిషేకం, 9.30గంటలకు లక్షకుంకుమార్చన, పుష్పాభిషేకం, 10.30 గంటలకు రుద్రహోమం, 11.30గంటలకు అష్టలక్ష్మి హోమం నిర్వహించనున్నట్లు వివరించారు.

రేపు అయ్యప్పస్వామికి విశేష పూజలు

నెల్లూరు(బృందావనం): అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తర ఫల్గుణిని పురస్కరించుకుని వేదాయపాళెంలోని అయ్యప్పస్వామి మందిరంలో సోమవారం విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్లు స్వామి అయ్యప్ప సేవా సమాజం అధ్యక్షుడు గూడల శేషగిరిరావు శనివారం తెలిపారు. భక్తులు అయ్యప్పస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ఆయుష్మాన్ భవ



నెల్లూరు(అర్బన్): నగరంలోని జయభారత్ ఆస్పత్రిలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్, ధర్మప్రచార మండలి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆస్పత్రిలోని రోగులకు తిరుమల శ్రీవారి లడ్డూప్రసాదం, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. తొలుత శ్రీవారి చిత్రపటం వద్ద పూజలు చేశారు. ధార్మిక మండలి జిల్లా అధికారి ఆర్ స్వామి మాట్లాడుతూ ఇకపై ప్రతి నెలా ఆయుష్మాన్ భవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సీవీ సుబ్రహ్మణ్యం, జీ రవికుమార్, ఎస్ జయరామయ్య, డాక్టర్ రమణయ్య పాల్గొన్నారు.

ముగిసిన పోషణ పక్వాడ పక్షోత్సవాలు



నెల్లూరు(వేదాయపాళెం): ఐసీడీఎస్ నెల్లూరు అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని నవాబ్‌పేట సెక్టార్‌లో ఉన్న కుసుమ హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రం-2లో పోషణ పక్వాడ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. నెల్లూరు అర్బన్ సీడీపీఓ అన్నపూర్ణ ముఖ్యఅతిథిగా హాజరై పోషకాహారంపై అవగాహన కల్పించారు. నవాబ్‌పేట సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, కార్యకర్తలు లలిత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడు చలమయ్య కన్నుమూత



కేవీ చలమయ్య(ఫైల్)

నెల్లూరు(బృందావనం): స్వాతంత్య్ర సమరయోధుడు కోన వెంకట చలమయ్య (89) శనివారం వేకువన సంతపేటలోని తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. నెల్లూరుకు రెండు పర్యాయాలు వచ్చిన గాంధీని తన బాల్యంలో వీక్షించిన చలమయ్య గాంధేయ మార్గాన్ని అనుసరించారు. అప్పట్నుంచి మరణించే వరకు అదే బాటలో కొనసాగారు. అమరజీవి పొట్టి శ్రీరాములుతో ఆయన ఎంతో సన్నిహితంగా ఉండేవారు. మాజీ సీఎం కొణిజేటి రోశయ్యకు ఆప్త మిత్రులుగా మెలిగారు. కాగా చలమయ్య భౌతిక కాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విభిన్న రుచులతో పసందైన వంటకాలు

నెల్లూరు(బృందావనం):చిల్డ్రన్స్‌పార్క్ రోడ్డులోని సితార రెస్టారెంట్‌లో విభిన్న రుచులతో పసందైన వంటకాలను అందిస్తున్నామని సితార రెస్టారెంట్ మేనేజింగ్ పార్ట్‌నర్ చల్లా చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు. సితార రెస్టారెంట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన మాట్లాడారు. తమ రెస్టారెంట్‌లో అధునాతన కిచెన్ ఎక్విప్‌మెంట్‌తో, 25 ఏళ్లకుపైగా అనుభవం కలిగిన చెఫ్‌లతో కొత్తరకం వంటలు అందిస్తున్నామన్నారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఫుడ్ ఐటమ్స్‌పై 10 శాతం తగ్గింపును అందిస్తున్నామన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



అలంకార్‌సెంటర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, పక్కన నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

- నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): పేదల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర నియోజకవర్గ పరిధిలోని 39వ డివిజన్‌లోని అలంకార్ సెంటర్, బ్రాహ్మణవీధి, మహాలక్ష్మమ్మ దేవస్థానం, శివాలయం, రావిచెట్టు సెంటర్, చామండివారితోట, తదితర ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎండీ ఖలీల్‌అహ్మద్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాధారణ కుటుంబం నుంచి ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన ఖలీల్‌అహ్మద్‌ను నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టారన్నారు. అలాగే సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనను ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారన్నారు. దివంగత సీఎం వైఎస్సార్ చొరవతో తాను ఈ స్థాయికి ఎదిగానన్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన వారు ఒకరు విద్యను వ్యాపారంగా చేసుకుని పబ్బం గడుపుతున్నారన్నారు. మరొకరు విదేశాల్లో వ్యాపారం చేసుకుంటున్నారన్నారు. అధికార దాహంతో రూప్‌కుమార్ పార్టీ వీడి వెళ్లారన్నారు. అలాగే స్వలాభం కోసం 39వ డివిజన్‌కార్పొరేటర్ నాగమణి పార్టీకి వెన్నుపోటు పొడిచి ప్రతిపక్ష పార్టీలో చేరారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అన్ని విధాలా సంక్షేమ లబ్ధి చేకూర్చిందని వివరించారు. అగ్రవర్ణాల్లోని పేదలకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెన్నుదన్నుగా నిలిచిన పార్టీ తమదేనని తెలిపారు. 39వ డివిజన్‌లోని బాలికల పాఠశాలను తమ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందిందన్నారు. డివిజన్‌లో రూ.1.05 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, మరమ్మతులు చేపట్టామన్నారు. చేపల, మాంసం మార్కెట్ల ఆధునీకరణ తమ ప్రభుత్వంలోనే జరిగిందని గుర్తుచేశారు. వివిధ పథకాల కింద రూ.32 కోట్ల మేర లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. స్వలాభం కోసం ప్రజలకు ద్రోహం చేసిన స్థానిక కార్పొరేటర్ నాగమణికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన వ్యక్తి నారాయణ అని, నైతిక విలువలు లేని అతనికి మహిళలపైన గౌరవంలేదన్నారు. జిల్లాను కబళించాలని రాజకీయ వ్యాపారులు చూస్తున్నారని, వారికి సరైన బుద్ధి చెప్పాలన్నారు. తనకు ఎటువంటి వ్యాపారాలు లేవని, ప్రజాసేవ, రాజకీయసేవ మాత్రమే తన వృత్తి అన్నారు. వారానికి ఐదురోజులు నెల్లూరులోనే ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. మిగిలిన రెండు రోజులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర ఉంటానన్నారు. లక్షల కోట్లు ఉన్నా ప్రజాసేవలో ఉండే ఆనందం దేనికి సాటిరాదన్నారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌అహ్మద్ మాట్లాడుతూ సామాన్యుడైన తనకు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారన్నారు. రానున్న ఎన్నికల్లో తనతో పాటు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



విజయసాయిరెడ్డికి అప్యాయంగా అరటిపండు తినిపిస్తున్న వృద్ధురాలు

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం



17వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలతో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని శనివారం ఆయన చేపట్టారు. స్థానిక కార్పొరేటర్ పేనేటి సుధాకర్, స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాముల రమణయ్య, తదితరుల ఆధ్వర్యంలో వడ్డిపాళెం, బీసీ కాలనీ, దళితవాడ, తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో వైఎస్సార్‌సీపీకి అన్ని వర్గాల ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షుడు ఆనం విజయకుమార్‌రెడ్డి, నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్రాధ్యక్షుడు మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి, పార్టీ నగరాధ్యక్షుడు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, ఎంపీపీ బూడిద విజయకుమార్, సీనియర్ న్యాయవాది మలిరెడ్డి కోటారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏసునాయుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, సీనియర్ నాయకులు షేక్ ఖాజావలీ, తురక సూరిబాబు, గుంటక వంశీ, పాతపాటి ప్రభాకర్, 17వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల దినోత్సవం



పొదలకూరురోడ్డులో విద్యార్థుల ప్రదర్శన



డీసీఓ కార్యాలయంలో అమరవీరులకు నివాళి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని జిల్లా సహకార శాఖ అధికారి(డీసీఓ) కార్యాలయంలో అమరవీరుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. డీసీఓ గురప్ప ఆధ్వర్యంలో దేశ స్వాతంత్య్ర కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీఓ మాట్లాడుతూ దేశ స్వాతంత్య్రం కోసం ఉద్యమించిన భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ను బ్రిటీష్ వారు 1931 మార్చి 23న ఉరి తీశారని తెలిపారు. వారి త్యాగానికి గుర్తుగా మార్చి 23వ తేదీని అమరవీరుల దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. డీసీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో..

భగత్‌సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకుని రెవల్యూషనరీ విద్యార్థి సంఘం(ఆర్ఎస్‌యూ) ఆధ్వర్యంలో నగరంలోని బీసీ వసతి గృహంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మునిరెడ్డి, కార్యదర్శి ఫణీంద్ర, వెంకటేష్, తేజ, రవి, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వేదాయపాళెం): భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాదుల నుంచి భారత లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు కత్తి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో అమర వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతిని నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వాతంత్య్ర ఉద్యమంలో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ కీలక భూమిక పోషించారన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీపీ నరసింహా, ఎంవీ రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హర్ష, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

- సంతపేటలోని ఆజాద్ సెంటర్‌లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ అహ్మద్, గోపాల్, అహ్మద్‌బాషా, లతీఫ్, మాబాషా, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.
- 17వ డివిజన్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అపోలో సెంటర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని అపోలో ఆస్పత్రి వైద్యులు శ్రీరామ్‌సతీష్ ప్రారంభించారు. అనంతరం యువత రక్తదానం చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, నాయకులు కట్టా సతీష్, సూర్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, నజీర్, ప్రసాద్, మధు, తదితరులు పాల్గొన్నారు.
- పీడీఎస్‌ఓ, ఎస్‌వైఎస్ ఆధ్వర్యంలో పొదలకూరు రోడ్డు సెంటర్‌లో విద్యార్థులు ప్రదర్శన చేపట్టారు. అనంతరం సండే మార్కెట్ మీటింగ్ హాల్‌లో భగత్‌సింగ్ వర్ధంతి సభను నిర్వహించారు. పీడీఎస్‌ఓ మాజీ రాష్ట్ర నాయకులు కృష్ణప్రసాద్, ఏఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర నాయకులు జాస్తి కిశోర్‌బాబు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ నగర కార్యదర్శి శశికుమార్, తదితరులు పాల్గొన్నారు.



బీసీ వసతిగృహంలో...



జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో..



అపోలో సెంటర్‌లో రక్తదాన శిబిరం ప్రారంభం



ఆజాద్ సెంటర్‌లో..

మోదీని ఉగ్రవాదిగా అభివర్ణించిన బాబు



నెల్లూరు(దర్గామిట్ట): గత ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఉగ్రవాదిగా అభివర్ణించిన చంద్రబాబు ఇప్పుడు ఆయనతోనే జత కట్టాడని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సమీర్ అన్నారు. నగరంలోని జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి కేంద్రంతో మాట్లాడి నిధులు సమకూర్చారన్నారు. నగరంలో దాదాపు రూ.1300 కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కుటుంబానికి రాజ్యసభతో పాటు టీటీడీలో పదవులు కల్పించి వైఎస్సార్‌సీపీ ఎంతో గౌరవించిందన్నారు. తమ నాయకుడు విజయసాయిరెడ్డికి కమిట్‌మెంట్ ఉందని, వేమిరెడ్డికి అది లేదన్నారు. టీడీపీ రూరల్ నియోజకవర్గంలో మైనార్టీ వర్గానికి చెందిన అబ్దుల్ అజీజ్‌కు వెన్నుపోటు పొడిచి కోటంరెడ్డికి సీటిచ్చిందన్నారు. నెల్లూరు సిటీ నుంచి మైనార్టీకి అవకాశం కల్పించి వైఎస్సార్‌సీపీ గౌరవించిందన్నారు. నారాయణ నాలుగేళ్ల తరువాత ప్రజల్లోకి వచ్చి అభివృద్ధిపై మాట్లాడడం ఏపాటిదన్నారు. తమ ప్రభుత్వంలో నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. నారాయణ భూగర్భడ్రైనేజీ పేరుతో నగరంలోని రోడ్లు పగుల గొట్టి వదిలేశారన్నారు. నెల్లూరు ఎంపీ స్థానంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందన్నారు. ఎంపీగా విజయసాయిరెడ్డి జిల్లాను అభివృద్ధి పథంలో నిలపడం ఖాయమన్నారు.

సన్మానం

నెల్లూరు (వీఆర్సీసెంటర్): 54వ డివిజన్‌లోని జగనన్న భవన్‌లో కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యుడు జమీర్‌అహ్మద్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను శనివారం సన్మానించారు. గత పన్నెండేళ్లుగా వైఎస్సార్‌సీపీలో కొనసాగుతూ సేవలందిస్తున్న 15 మందిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలతో ప్రతిపక్షం వెన్నులో వణుకు

నెల్లూరు(దర్గామిట్ట): 'వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు మొదలయ్యాయి. ప్రతిపక్షం నుంచి వందల సంఖ్యలో నాయకులు చేరబోతున్నారు. భవిష్యత్తులో ప్రతిపక్షం వెన్నులో వణుకు పుట్టడం ఖాయం' అని ఆ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి తెలిపారు. శనివారం రామ్మూర్తి నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో విజయసాయిరెడ్డి సమక్షంలో ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ సుందర్‌తో పాటు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన 150 మంది ఆ పార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌అహ్మద్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రజారంజక పాలనను చూసి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఆ పార్టీని వైఎస్సార్‌సీపీలో చేరడం శుభపరిణామమన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ్ సుందర్ తమ పార్టీలోకి రావడం సంతోషకరమన్నారు. నిత్యం అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసే టీడీపీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావడం తథ్యమన్నారు.



ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయసాయిరెడ్డి

జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుందాం



నెల్లూరు(బారకాసు): రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించుకుని జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని 19వ డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వరాల లక్ష్మీనారాయణ అన్నారు. వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా 19వ డివిజన్‌లో శనివారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ డివిజన్ కన్వీనర్లు గడ్డం కృష్ణారెడ్డి, పరంధామయ్య, కామేశ్వరమ్మ, శ్రీదేవమ్మ, మంజులమ్మ, విమలమ్మ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

మొండి బకాయిదారులపై చట్టపరమైన చర్యలు

నెల్లూరు(బారకాసు): కార్పొరేషన్‌కు పన్నులు బకాయి ఉన్న వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ వికాస్‌మర్మత్ హెచ్చరించారు. శనివారం ఆయన ఏబీఎం కాంపౌండ్ నిర్వాహకులను కలుసుకుని పన్ను బకాయిలపై ప్రత్యక్షంగా వివరణ కోరారు. 1999-2000 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు అసలు వడ్డీ కలిపి ఏబీఎం సంస్థ రూ.67 లక్షలు బకాయి ఉందని, నెలాఖరులోపు ఏక మొత్తంలో రూ.20 లక్షలు చెల్లిస్తే దాదాపు రూ.47లక్షలు మినహాయింపు లభిస్తుందన్నారు. మంగళవారంలోపు చెల్లించాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సంస్థ కస్టోడియన్ మహిమాంబకు కమిషనర్ సూచించారు. సెలవు దినాల్లో సైతం పన్నుల చెల్లింపు కేంద్రాలను నడుపుతున్నామని, నగర ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనపు కమిషనర్ శర్మద, రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్ అజయ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే అనిల్ పుట్టినరోజు వేడుకలు



వెంకటేశ్వరపురంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



54వ డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట)/నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్‌లు కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. 46వ డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సమీపంలోని వినాయక మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- 54వ డివిజన్‌లోని జగనన్న భవన్‌లో కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యుడు జమీర్‌అహ్మద్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పంచారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మస్తాన్, ఖయ్యూం, జెస్సీ, ప్రకాష్, అన్వర్, జాకీర్, అస్లాం, సత్తార్, సలాం, శోభన్, బాషా తదితరులు పాల్గొన్నారు.
- 53వ డివిజన్ వెంకటేశ్వరపురంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సచివాలయ కన్వీనర్ వెంగళరెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి కేక్ కట్ చేశారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నాగసుబ్బారెడ్డి, బ్రహ్మరెడ్డి, నాగరాజు, విజయ్, రాజశేఖర్, వెంకటరమణమ్మ, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.
- గాంధీ గిరిజన కాలనీలో బాగి వెంకటరమణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిల్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి 101 కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు జమీర్‌అహ్మద్, నాయకులు వెంగళరెడ్డి, నాగసుబ్బారెడ్డి, బ్రహ్మరెడ్డి, నాగరాజు, ఆదిశేషయ్య, భీముడు, హజరత్, తిరుపతమ్మ, రమణయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.
- 54వ డివిజన్, జనార్దన్‌రెడ్డి కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ డివిజన్ కార్పొరేటర్ సఫియా ముజీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచారు. పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మునీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారాయణలో అరుదైన శస్త్రచికిత్స

నెల్లూరు(అర్బన్): తీవ్రమైన తలనొప్పితో అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఓ రోగికి అత్యంత అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా చేసి ప్రాణాలు కాపాడామని నారాయణ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యూరోసర్జన్ సాయికిరణ్ వెల్లడించారు. వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగుకు చెందిన 57 ఏళ్ల గురుస్వామి భరించలేని తలనొప్పితో అపస్మారక స్థితిలో ఆస్పత్రికి వచ్చారని తెలిపారు. వైద్యపరీక్షలు చేయగా మెదడులో ఐదు ఎన్యూరిజంలు ఉన్నాయన్నారు. తొలిరోజు ఎడమవైపున్న మూడు, రెండో రోజు కుడివైపున్న రెండింటిని 24 గంటల పాటు నిర్విరామంగా శస్త్రచికిత్స చేసిన ప్రాణాలు కాపాడామని తెలిపారు. వైద్యులు అనిల్, కృష్ణచైతన్య, పృథ్వీ, బృంద, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ హరిష్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ అరుణ్‌కాంత్, హాస్పిటల్ ఏజీఎం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌ను విధిగా పాటించాలి



ప్రియదర్శిని కళాశాలలో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాల్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేసీ సేతు మాధవన్, ఆర్వో వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): ఎన్నికల సంఘం సూచించిన నియమావళిని ప్రతిఒక్క పౌరుడు విధిగా పాటించాలని నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్/కమిషనర్ వికాస్‌మర్మత్ సూచించారు. చిల్డ్రన్స్‌పార్కు రోడ్డులోని ఎలైట్ వైన్‌షాపు, మినీబైపాస్‌లోని పరమేశ్వరి కల్యాణ మండపం, సంతపేటలోని పాన్‌బ్రోకర్ల దుకాణాలను శనివారం ఆయన తనిఖీ చేసి సూచనలు జారీ చేశారు. ఎన్నికల కోడ్‌ను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో శానిటరీ, ఎంసీసీ, ఎఫ్ఎస్‌టీ, ఎక్సైజ్, పోలీస్, జీఎస్టీ విభాగాల బృందాలు పాల్గొన్నాయి.

స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాల్ ఏర్పాట్ల పరిశీలన

నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాల్ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, ట్రైనీ కలెక్టర్ సంజనాసింహా, ఆర్వో వికాస్‌మర్మత్ పరిశీలించారు. సంబంధిత అధికారులకు ఏర్పాట్లపై తగిన సూచనలు చేశారు. వారి వెంట డీఆర్వో లవన్న, కార్పొరేషన్ అదనపు కమిషనర్ శర్మద, ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు ఉన్నారు.